శ్రీ పి. వి. కృష్ణమూర్తి.



# ఎవరు పెద్దమనిషి!

"మీరు గనక రాకపోతే సంక్రాంతికి నామీద అంతవొట్టు సుమండీ" అనే సునంద వుత్తరంతోసహా మావగారి దగ్గర్నుంచి చేటభారత మంత సంక్రాంతి ఆహ్వానలేఖ వచ్చింది

వారి ప్రార్థన కాదనలేక వారంరోజులశెలవు అతి కష్టంమీద పొంది బయలుదేరాను.

అత్తవారింట్లో అడుగుపెట్టగానే "దయచేయండి" అనే స్వాగతవచన పూర్వకంగా జరగవలసిన ముచ్చట్లూ. తప్పట్లు (అట్లూ. గతసంక్రాంతికి రానందుకు చీవాట్లూ) సక్రమంగా జరగడంవల్ల అల్లుణ్ణయిన నాకు అలగడానికి తగిన కారణం కనిపించలేదు

పండుగ మూడురోజులూ బలే కులాసాగా గడిచింది కాఫీలూ. ఫలహారాలు. భార్యతోటీ. మరదలు సరళతోటీ. వేళాకోళాలూ, వెక్కిరింతలూ

నాలుగోనాడు భోజనాలయ్యాక నాకేమీ తోచిందిగాదు సరళ కూడా యింట్లో వున్నట్టు కనబడదు. సునంద వాళ్ళతల్లికేదో సాయపడుతోంది వంటింటో మామగారు ఆఫీసుకెళ్ళారు చదవడానికైనా మంచి పుస్తకాలేవీ లేవు అట్లా బజారువేపువెళ్ళి ఒక "వినోదిని" కొనుక్కుని. కిళ్ళీ నములుతూ యింటికివచ్చా

వినోదిని పేజీలు తిరగవేస్తూవుంటే "ఎవరు పెద్దమనిషి" అనే శీర్షిక నాకళ్ళని యిట్టే ఆకర్షించి పారేసింది. పెద్దమనుష్యలనుగురించిన కొంతమంది పెద్దమనుష్యులనిపించుకున్నవారు చేసిన వింత నిర్వచనములవి వాటిమూలంగా యెవరు పెద్దమనుష్యులో మనం నిర్ణించుకోవాలట కాని వాటిని చదివాక యెవరి అభిప్రాయం పెద్దమనుష్యులకు పట్టించాలో నాకేమీ భోదపడలేదు యెంచేతంటే వాటిలో కొన్ని సనాతనాలూ, మరికొన్ని అధునాతనాలూను యేవొక్కరిదృష్టితో మనం పెద్దమనుష్యుల్ని సృష్టించినా ససేమిరా తక్కినవారి అభిప్రాయాలు తద్భిన్నంగా వుండి యెన్నుకున్న దృష్టినీ, యెన్నుకోబడిన పెద్దమనిషినీచూసి విరగబడి నవ్వుతున్నై అసలు ఈ లక్షణాలతో కూడుకున్నవారేనా పెద్దమనుష్యులు ? లేకపోతే ఫలానావారు పెద్దమనిషి అని చెప్పడానికి మరేమైనా వుండాలా యింతకీ లోకంలో పెద్దమనుష్యు లెవరు ? నా బుర్ర సమస్యలో పడింది

"అమ్మ దొంగా" అంటూ వెనుకనుంచి గబుక్కున పుస్తకం లాక్కుంది సునంద కొంటెగా నవ్వుతూ. నేనేమీ అనలేదు ఆలాగే కూర్చున్నా ఆలోచిస్తూ

"ఎవరు పెద్దమనిషి" గట్టిగా చదివింది సునంద. నేనూ వింటూనే వున్నా.

"రాసినవాళ్ళందరూ తెలివైనవాళ్ళే !" అంది మూతివిరుస్తూ చదివాక.

"ఏం" అన్నా.

"అంతా మొగాళ్ళనోదే."

"అవుతే"

"మొగాళ్ళలో పెద్దమనుష్యులేమిటీ మీ మొహం". ఆవిడ మాటలు నా కర్థంకాలేదు.

అయినా "ఎవరు పెద్దమనిషి" అని అడుగుతే వొక్కముక్కతో యివ్వాలిసిన జవాబుకు, అసలుసంగతివదిలి, యిన్ని నిర్వచనాలేమిటీ అంది మళ్ళీ నవ్వుతూ.

ఏమిటీ యీవిడ ధోరణి మహా తెలిసినట్టు, "అవుతే నువ్వు చెప్పు చూదాం" అన్నా

"కనుక్కోలేరూ, యింతేనా మీ తెలివి" నవ్వుతోంది. నాకు లీలగా కోపం వచ్చింది

ఇంతలోకే వాళ్ళమ్మ కేకవేయడంచేత వొక్కపరుగుతీసింది లోపలికి. నాకంతా అయోమయంగా వున్నాయామె మాటలు మహామహావారినే తీసివేసింది ఈ పెద్దమనిషి. వొక్క మాటలో నిర్వచనంట

పదినిముషాలకల్లా మళ్ళీవచ్చి తొందర తొందరగా పుస్తకాలను గెలగిస్తూంది

"ఏమిటా" అన్నా

"పంచాంగం."

"దేనికీ"

"కావాలి ఇవ్వాళ యేనక్షత్రం" అంది ఆత్రంతో. ఆ ప్రశ్న నా కాస్టే వినపడలేదు. ఆమె చెయ్యిపట్టుకున్నా "చెబుదూ."

"ఏమిటీ "

"ఎవరు పెద్దమనిషి ?"

"మా సరళ" కొంటెగా విరగబడి నవ్వింది.

"అంటే."

"పోదురూ, మీకంతా వొలిచినట్టు చెప్పాలి. సరళ పెద్దమని షైంది" అంది కాన్త సిగ్గుపడుతూ.

"రజస్వలా, ఎప్పుడూ."

"ఇప్పుడే........" పంచాంగానికోసం వెదుకుతోంది.

నాకు పొట్ట చెక్కలైంది నవ్వుతో. దీనిదుంపదెగ యెంత విచిత్రమైన నిర్వచనం చేసింది "ఎవరు పెద్దమనిషంటే రజస్వలైన పడుచని."

---


## ఇంద్రజాల మహేంద్రజాలం

ఈ గ్రంధంలో యోగదృష్టి, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేక తమాషాలు, మనుష్యుని మాయం చేయుట, మామిడిచెట్టు పుట్టించుట, జీవసమాధి, శరీరం లేనితల మాట్లాడుట, గాలిలో మనుష్యుని నిల్పుట, మొ॥ వినోద విద్యలున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు.

వెల రూ 4. **Fortune Fruit Talisman Rs. 10.**

## చమత్కారగణితం (అచ్చువుడు)

ఇందు విచిత్ర వినోద మనోగణితములు, చిక్కు ప్రశ్నలు యుక్తి లెక్కలు, తమాషా లెక్కలు గలవు. దీనిని చదివిన తెలివి గలుగును. వెల రు 1. వి. పి. చార్జి 9 అ. వి. పి.గ పంపము. డబ్బు ముందుపంపండి పోస్టుచార్జీ మేమే భరించి పంపుదుము.

పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు,

అని వ్రాసేది.



రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చు

## రమణవిలాసిని వటికా

వీర్యమును స్తంభించుటకు యుక్తమైన ఔషధము. వీర్యము నీరువలె పలుచబడిపోయి, రతిక్రీడయందు అపుడల లేకున్నచో ఈ మాత్రలను తప్పక వాడవలయును. వెల డబ్బా రు. 1.

**మ ద న మం జ రీ ఫా ర్మ సీ,**

184 చైనాబజారురోడ్డు, మద్రాసు.

ఏజంట్లు కర్నూలు:—కే. యస్. కోసిగి అండు సన్స్.

,, అనంతపురం:—వై. సాంబయ్య, జార్జిపేట.

,, ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

,, తిరుపతి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు.

,, తాడికొండ:—నేటివు డాక్టరు సానకాలు గారు.

,, తెనాలి:—ధనలక్ష్మి అండ్ కో.



## కాశ్మీర్

అన్ని విధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము మొదలగు అన్ని శ్లేష్మ వ్యాధులకు అన్ని తత్వముల మీదను అమోఘముగ పనిచేయును.

## సుధాచంద్రిక

అన్ని శగలకు ఇంజక్షనువలె పని చేయును. గనేరియా క్రిములను సంహరించి వ్యాధిని మొదలంట నివారించును.

## చంద్ర

ఋతుశూల, ఋతుబద్ధము, ఎఱుపు, తెలుపు కుసుమలు తగ్గించి, నూతన తేజస్సు నిచ్చును.

అన్ని మందుల షాపులలోను దొరకును.

## క్షీరసముద్రం ఫార్మసీ,

రాజమండ్రి.



## ప్రొఫెసర్ రావ్

ఆస్ట్రోపామిస్టు & న్యూమరాలజిస్టు

మీరు ఏవిధంగా మార్చుకుంటే అదృష్టం కలుగుతుందో, మీకు ఏరోజులు మంచివో, మీకు అదృష్టకరమైన రంగులేమిటో, మీకు తగిన దైవమందులేమిటో ఇవన్నీ చెప్పడానికి ఛార్జీ 5 రూపాయలు మాత్రం. పాశ్చాత్య శాస్త్రరీత్యా, హైందవశాస్త్రరీత్యా చక్రం క్లుప్తంగా వెయ్యడానికి ఛార్జీ 2 రూ. పూర్తిగావెయ్యడానికి 10 రూ. మీరు పుట్టినతేదీ, సమయం, జన్మస్థానం తెల్పాలి. జన్మలగ్నం సరిచెయ్యడానికి ఛార్జీ 5 రూ. సంవత్సర ఫలితాలు 3 రూ. జీవితాంత ఫలితాలు 15 రూ. మూడు ప్రశ్నలకు 1 రూ. మీరు వుత్తరంవ్రాసే సమయాన్ని తెల్పండి.

**ANDHRA JYOTI NILAYAM,**

**Wilson Gardens, : : Banghlore.**